# ఎప్‌సెట్‌కు 1.75 లక్షల దరఖాస్తులు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్)కు 1,75,991 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కో కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగానికి 1,27,758 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 48,115 మంది రెండింటికీ 118 మంది కలిపి మొత్తం 1,75,991 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. ఆలస్య రుసుం లేకుండా వచ్చేనెల నాలుగో తేదీ వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశముందని తెలిపారు. ఆలస్య రుసుంతో అదేనెల 24 వరకు దరఖాస్తులను సమర్పించొచ్చని సూచించారు. ఏప్రిల్ 29 నుంచి మే ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 29,30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు, మే రెండు నుంచి ఐదో తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఇతర వివరాల కోసం https://eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.